# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 18 | జనవరి | 2023 | పేజీలు : 5





# కంటి వెలుగును విజయవంతం చేయాలిః మంత్రి జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట జనవరి 17 మనం ప్రతినిధిః** జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు వైద్య, ఆరోగ్య శాఖ, సూర్యాపేట మున్సిపాలిటీ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... మానవ శరీరంలో అన్నిటికంటే ప్రధానమైనది కంటి చూపు అని, దాని పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. సిఎం కేసిఆర్ ఎంతో ముందు చూపుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 600 క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష చేసి అందుకు సంబంధించి ఆపరేషన్ అవసరమనిపిస్తే 15 రోజులలో ఆపరేషన్ చేసే వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా నేడు ఖమ్మంలో జరిగే సభకు ముఖ్యమంత్రి కేసిఆర్‌తో పాటు పంజాబ్, ఢీల్లీ, కేరళ ముఖ్యమంత్రులు వస్తున్నట్లు తెలిపారు. వీరి సమక్షంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ హేమంత్ కేశవ్, డిఎంహెచ్ఓ కోట చలం, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ రామాంజుల రెడ్డి, మున్సిపల్, వైద్యశాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లుః కలెక్టర్



**సూర్యాపేట జనవరి 17 మనం ప్రతినిధిః** ఈ నెల 26న భారత దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లా కేంద్రంలోని ఈ వేడుకలను పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్‌ను అలంకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజల సిట్టింగ్‌కు సంబంధించి ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లను చేయాలని పేర్కొన్నారు. వేడుక లకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, త్రాగునీరు, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని మున్సిపల్, ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, ఆర్‌డీఓలు రాజేంద్ర కూమార్, కిషోర్‌కూమార్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో గుణాత్మక మార్పు

### కేసిఆర్ నాయకత్వం దేశానికి అవసరం
### బిజెపి పాలనలో అన్ని వర్గాల్లో అసంతృప్తి
### చరిత్ర సృష్టించేలా ఖమ్మం బహిరంగసభ
### – ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, జనవరి 17(మనం న్యూస్) :** ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, కాంగ్రెస్‌కు చరిత్ర తప్పా భవిష్యత్తు లేదని, ఈ సమయంలో యావత్ ప్రజానికం మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడ బీర్ఎస్‌కు మద్దతు తెలుపుతుండటం శుభపరిణామమని అన్నారు. ఈనెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ తొలి బహిరంగ సభను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ అనతి కాలంలోనే తన లక్ష్యాన్ని చేరుకుందని, సీఎం కేసిఆర్ ఎనమిదిన్నర ఏళ్ళ పాలనలో అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. మిషన్ కాకతీయ, ప్రాజెక్టులు, ఉచిత కరెంట్, నాణ్యమైన విత్తనాల పంపిణీ, రైతుబంధు, రైతుభీమా, పథకాలకు రూపకల్పన చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చారని, పేద, బలహీనవర్గాలకు విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలల ఏర్పాటు, మెరుగైన వైద్య సేవలు, కళ్యాణలక్ష్మి, కంటి వెలుగు పథకాలు పేదల మనసును గెలుచుకున్నాయని అన్నారు. బిజెపి తమ స్వార్థ ప్రయోజనాల కోసం మతాన్ని అస్త్రంగా వాడుకుని విధ్వేషాలు సృష్టిస్తుందని అన్నారు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణంతో పాటు నిరుద్యోగులకు కొలువుల భర్తీకి పచ్చజెండా ఊపింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్ శక్తులకు లబ్ది చేకుర్చుతున్నారని, పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా సరైన మద్దతుధర ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి



చేస్తున్నారని అన్నారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తున్నారని, ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికైన ప్రభుత్వాలను దింపే నీచ సంస్కృతికి తెర తీసిందని, కాషాయ పార్టీకి కళ్లెం వేయాలంటే పోరాటం, చైతన్యం నేపథ్యం కలిగిన తెలంగాణకే సాధ్యమని అన్నారు. దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసిఆర్ ఖమ్మం నుండి సమర శంఖం ఊదనున్నారని, కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు, ఇతర జాతీయ నేతల బహిరంగ సభకు హాజరవుతున్నారని, ఈ సభ ఓ చరిత్రలా మిగలనుందని అన్నారు. ఈ సంధర్భంగా ప్రజలు బీఆర్ఎస్‌కు ఆశీస్సులు అందించాలని ఆమె పిలుపునిచ్చారు.

# బాలికపై అత్యాచారం: బాలిక మృతి

3లో



# 25లోగా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల అర్హుల తుది జాబితాను సమర్పించాలి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరి, జనవరి 17(మనం న్యూస్) :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి ఇండ్లు పూర్తయిన గ్రామాలలో గ్రామసభలను పూర్తి చేసుకుని ఈనెల 25లోగా తుది అర్హుల జాబితాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తహశీల్దార్‌ను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్సు హాలులో డబుల్‌బెడ్‌రూంఇళ్లపై ఆమె తహశీల్దార్‌లు, మండల స్పెషల్ ఆఫీసర్స్, ఆర్ అండ్‌బి, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కె వెంకట ఉపేందర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్స్ సిపిఓ మాన్యానాయక్, ఇడి ఎస్సీ కార్పోరేషన్ శ్యాంసుందర్, జిల్లా సహకార అధికారి పరిమళాదేవి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, అడిషనల్ డిఆర్డిఏ నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ ఎడి నీలిమ, కలెక్టరేట్ సూపరిండెంట్ నాగలక్ష్మి, పంచాయతీరాజ్ డిఇఇ గిరిధర్, ఇంజనీరు అలీ, తహశీల్దార్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, వీరాబాయి, అశోక్‌రెడ్డి, జ్యోతి, జయమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి



**తుంగతుర్తి జనవరి 17 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్ కూమార్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గొపగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... నేడు జరుగబోయే ఖమ్మం బహిరంగ సభకు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గొపగాని రమేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చెరుకు పరమేష్, కట కం సూరయ్య, రవికూమార్, వెంకన్న, రాములు, నాగమల్లు, శాంతయ్య, విమల, కిరణ్, ఆశోక్, తదితరులు పాల్గోన్నారు.

## మృతి చెందిన యువకుడి కుటుంబ సభ్యుల పరామర్శ



**పెన్ పహడ్ జనవరి 17 మనం న్యూస్:** మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి కళ్యాణి చక్రవర్తి సంక్రాంతి రోజున అన్నారం గ్రామంలోని సాగర్ ఎడమకాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందగా మంగళవారం మృతిని కుటుంబ సభ్యులను జెడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్ పరామర్శించారు. ఈ సందర్బంగా మృతి కుటుంబ సభ్యులకు ప్రగఢా సానుభూతిని తెలిపారు. పరామర్శిస్తున్నవారిలో సిఆర్పి మామిడి సైదులు, వసంత, ఆత్మకూర్ ఎస్ పిఎస్సిఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## జాతర పనులను ప్రారంభిస్తున్న చైర్ పర్సన్



**సూర్యాపేట టౌన్ జనవరి 17 మనం న్యూస్:** వచ్చే నెల 05 నుండి 09 వరకు జరుగు రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర పెద్దగట్టు(లింగమంతుల స్వామి) జాతరకు వచ్చు భక్తులకు ఏటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుకునేందుకు ఏర్పాట్లను మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ రామాంజుల రెడ్డిలు అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. దురాజ్ పల్లి జాతర గుట్ట చుట్టు ఉన్న పిచ్చి మొక్కలను, కంప చెట్లను, లెవెలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జటోత్ లక్ష్మి మకట్‌లాల్, ఇఇజికెడి ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎండి గౌసుద్ధిన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

## వెంపటి కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**తుంగతుర్తి, జనవరి 17 (మనం న్యూస్):** తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా గుండగాని మల్లేష్, ఉపాధ్యక్షులు కొండ మహేష్, కార్యదర్శిగా దికొండ శివ, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులుగా కొండగడప ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా దేవరపు మురళీధర్, కార్యదర్శిగా కొండ నవీన్, రైతు సంఘంలో అధ్యక్షులుగా దాసరి వినోద్, ఉపాధ్యక్షుడిగా కుంభం హరిష్, కార్యదర్శిగా వల్లపు వేణు నియామకం జరిగినట్టు తెలిపారు. ఈసందర్బంగా పలువురు మాట్లాడుతూ ఎన్ని కుట్రలు కుతంత్రాలు పరిచిన, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని కోరారు.

## కాలువలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**పెన్‌పహాడ్, జనవరి17(మనం న్యూస్):** మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి సైదులు-వసంత దంపతుల కుమారుడు కళ్యాణ్‌చక్రవర్తి సంక్రాతి పండుగ సందర్బంగా సొంత ఊరి అయిన ఆనంతారం గ్రామానికి వచ్చి యువకుడు సాగర్ ఎడమ కాల్వలో పడి గల్లంతు అయిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సాగర్ ఎడవ కాలువలో ఆదివారం ప్రమాదవశాత్తు కాలు జారీ మృతి చెందగా గత మూడు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు. దీనితో గరిడేపల్లి మండల పరిధిలోని మర్రికుంట చెరువు లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

## ముగ్గుల పోటీలు మహిళల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తుంది: మంత్రి



**సూర్యాపేట జనవరి 17 మనం ప్రతినిధి:** ప్రతి సంక్రాంతికి నిర్వహించే ముగ్గుల పోటీలతో మహిళల్లో నైపుణ్యాన్ని కనబరుస్తు, ఆహ్లదమైన పోటీని ఇస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 45వ వార్డు పద్మశాలి యువజన సంఘం, జీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు మొదటి నుంచి ఆరు బహుమతులను మంత్రి జగదీష్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.... ముగ్గుల పోటీలలో సూర్యాపేట మహిళలు చైతన్యం వెల్లివిరిసిందని అన్నారు. తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాలను ప్రతిభించేలా సమజానికి మంచి సందేశాలను అందించేలా ముగ్గులు వేసిన మహిళలకు అభినందనలని కొనియాడారు. చాలా మంది సైనికులకు, రైతులకు ప్రోత్సహాకాలు అందించేలా ముగ్గులు వేయడం శుభసూచకమని తెలిపారు. భారతీయ సంస్క ృతి సాంప్రదాయాలు కొనసాగాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా కొత్త భార్గవి, రెండోవ బహుమతి దేవరశెట్టి సుగుణ, ముడవ విజేత మొండి కత్తుల వసుందర, నాలుగు యనమల్ల ప్రవల్లిక, ఐదు వెంపటి మాధవి, ఆరు పులి హైమావతితో పాటు, 15 కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య, కౌన్సిలర్ గండురి పావని, ముగ్గుల పోటీ నిర్వహుకులు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండురి ప్రకాశ్‌కృపాకర్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు అప్పం శ్రీనివాస్, మిట్టకొల యుగేందర్, మిష్క సువర్ణవీరయ్య, నూకల వెంకట్ రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మరెడ్డి, శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్, రమేష్, న్యాయనిర్ణేతలు డాక్టర్ దుర్గబాయి, న్యాయవాది రమాదేవి, తదితరులు పాల్గోన్నారు.

## 50 వేల మెజారిటీతో గెలిచి తీరుతాం: పటేల్



**సూర్యాపేట టౌన్ జనవరి 17 మనం న్యూస్:** రాబోయే ఎన్నికల్లో 50వేల మెజారిటీతో గెలిచి తీరుతానని లేదంటే రాజీనామ చేస్తానని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి జోస్యం చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో నియోజక వర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధిని తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరిచిపోరని, కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రంలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రం నుండి మొదలుకొని నియోజకవర్గంలోని ప్రతి ఎమ్మెల్యే భూ కుంభకోణంలో ఉన్నారని పేర్కోన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి సిఎం కేసిఆర్ ఎం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ని ఎదుర్కోనే శక్తిలేక నియోజకవర్గంలో రెండు వర్గాలంటు విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అధిష్టానం ఆదేశించి బరిలో నిలిపిన వ్యక్తి గెలుపు కోసమే అందరు పార్టీలో పని చేస్తామే తప్ప తమలో ఎటువంటి గ్రూపులు లేవని ఈ సందర్బంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరైన పార్టీ కొరకు మాత్రమే పని చేస్తామని, తాను రాజకీయాల్లో ఉన్నంత కాలం ప్రజల సమస్యల పరిష్కారానికి మాత్రమే పని చేస్తానని తెలిపారు. అధికార పార్టీ నాయకులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో భూదందాలు సెటిల్



మెంట్లకు తెర లేపుతున్నారని వారికి అధికారులు తోడై వంత పాడుతున్నారని అన్నారు. కేంద్రంలో మోడి సర్కార్ మతతత్వాన్ని రెచ్చగొట్టి వేడుక చూస్తున్నారని చెప్పారు. విభజించి పాలించు అనే దృక్పథంలో పాలన సాగిస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలు, ముఖ్యంగా యువత దీనిని గమనించి బిజేపి దేశం నుండి కూకటివేళ్లలో పెకిలించాలని పిలుపునిచ్చారు. అనంతరం ముడు నెలల పాటు నిర్వహించే నియోజక వర్గ ర్యాలీ గురించి కార్యకర్తలకు వివరించారు. ఈ సమావేశంలో నాయకులు గట్టు శ్రీను, షఫీఉల్లా, వెగులు వెంకన్న, పిల్లల రమేష్, నామ ప్రవీణ్, స్వామినాయుడు, వీరమల్లు, బంటు చోక్కయ్య, షేక్ ఫారూక్, ఉపేందర్, రంగారెడ్డి, వివిధ మండలలా నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్యాపేట టౌన్ జనవరి 17 మనం న్యూస్:** పట్టణంలోని జివివి ఫంక్షన్ హాలులో చివ్వెంల మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలకు చెందిన 2002-23 సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు, తాము పదవ తరగతి చదివి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా నాటి సృతులను, చదువు నేర్పిన గురువులను సత్కరించుకున్నారు. అప్యాయంగా నాటి మిత్రులు ఒకరిని ఒకరు పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి ఉపేంద్ర, మల్లేష్, సైదులు, విజయ్, కోటేశ్వర్రావు, శిగ నాగరాజు, జానయ్య, పటాన్ పాషా, చందు, సంధ్య, జయసుధ, స్వప్న, హాసీన, రాంబాబు, తదితరులు పాల్గోన్నారు.

## వేసవిలో నీటి సమస్య రాకుండా జాగ్రత్త పడాలి: బొల్లం




**నడిగుడెం జనవరి 17 మనం న్యూస్:** రానున్న వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్య రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు జాగ్రత్తలు తీసుకోవాలని కొదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యలయంలో ఎంపిపి యాతకుల జ్యోతి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో మరెక్కడలేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ఒక తెలంగాణ లోనే కేసిఆర్ పాలనలో అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. గ్రామాలలోని నివాసల మధ్య ఉన్న 11కెవి విద్యుత్ లైన్‌ను తొలగించేందుకు సర్కార్ ప్రత్యేక ఆదేశాలను జారీ చేసిందని, అందుకు అనుగుణంగా విద్యుత్ అధికారులు పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పంచాయితీలతో కలిసి సమన్వయం చేసుకోవాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటిస్ బాణాల కవిత, వైస్ ఎంపిపి బద్దెటి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో, ఎంపిడి ఓలు, నాగేశ్వర్రావు, ఎర్రయ్య, వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపిటిసిలు, అధికారులు పాల్గోన్నారు.

# నేటి నుండి కంటి వెలుగు కార్యక్రమం

## – అధికారులు సమన్వయంతో పనిచేయాలి : డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్




**హుజూర్‌నగర్, జనవరి 17, మనం న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్ , ఆర్డీవో వెంకారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఏర్పాటు చేయనున్న కంటివెలుగు శిబిరాన్ని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... 18సంవత్సరాలు పై బడిన వారందరూ కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేస్తున్న శిభిరాల్లో ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవచ్చున్నారు. కంటి వెలుగు శిభిరానికి వచ్చే వారికి ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మండల వైద్యాధికారి డా. పుష్పలత, మండల ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, మండల పంచాయితీ అధికారి ఎస్‌కే. మౌలానా, ఇంఛార్జ్ తహశీల్దార్ దామోదర్‌రావు,సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, వైద్యసిబ్బంది అంజయ్య, శ్రీనివాస్, విజయ, పాల్గొన్నారు.



**హుజూర్‌నగర్‌లో....**

హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ఏర్పాటు చేయనున్న కంటివెలుగు కార్యక్రమ ఆహ్వానపత్రికను కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, వైద్యసిబ్బంది ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి అందజేశారు. వార్డు పరిధిలోని పద్మశాలి భవన్‌లో నిర్వహించనున్న కంటివెలుగు శిభిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఆపరేషన్లు, కళ్ళజోడులు, మందులను ఉచితంగా అందించనున్నట్లు తె లిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది హైమావతి, వినోద, పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## – జిల్లా వైద్యాధికారి స్వప్న



**వలిగొండ, జనవరి 17(మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి నిర్వహించ తలపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి స్వప్న కోరారు. మంగళవారం వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఈనెల 19న నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి పాఠశాల భవనాన్ని స్వప్నతో పాటు ఎంపీపీ నూతి రమేష్‌రాజు పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతున్నదని 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఎంపీపీ నూతి రమేష్‌రాజు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో ప్రతిఒక్కరికి ఉచిత పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారికి పాఠశాల భవనంలో గ్రామపంచాయతీ అధికారులు అన్ని సదుపాయాలు కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో గీతారెడ్డి, డాక్టర్ గాయత్రి, రమేష్, తేజస్విని, వెంకటేశ్వర్లు, వసంతకుమారి, సూపర్‌వైజర్ సువర్ణకుమారి, శౌరి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దంతూరి నరేష్‌కుమార్, శ్రీశైలం, కార్యదర్శి స్నేహలతరెడ్డి, ఆశాకార్యకర్తలు సంతోష, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 19వ తేదీ నుండి ప్రారంభం కానున్న రెండో దశ కంటి వెలుగు



**నాగార్జునసాగర్, జనవరి 17(మనం న్యూస్) :** రెండవదశ కంటి వెలుగు కార్యక్రమానికి 18వ తేదీన ఖమ్మంలో సీఎం కేసిఆర్ ప్రారంభించిన అనంతరం 19వ తేదీ నుండి నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ జోసెఫ్ హైస్కూలు ఆవరణలో రెండవదశ కంటి వెలుగు కార్యక్రమానికి నాగార్జుసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, నల్లగొండ ఎమ్మెల్సీ కోమటిరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూష, శరత్‌రెడ్డి, వైస్‌చైర్మన్, కౌన్సిరల్‌లు ఈ కార్య క్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నందికొండ మున్సిపాలిటీ కమీషనర్ రవీందర్‌రెడ్డి, చైర్మన్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ ఏఎన్‌ఎం, సూపర్‌వైజర్, సిబ్బంది, అంగన్‌వాడీలు, పిపి యూనిట్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

# పిడిఎఫ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**గుండాల, జనవరి 17(మనం న్యూస్) :** మండలంలోని పెద్ద పాఠశాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పెద్ద పాఠశాల డెవల్మంట్ ఫోరం, ఆశ్రమం హాండ్ ఆఫ్ సంస్థ వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా సుమారు 300 మంది రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు సంస్థ అధ్యక్షులు కేశవులు, ఫౌండర్ కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బందెల ప్రమోద్, పిడిఎఫ్ కార్యనిర్వాహకులు గూడెల్లి మహేష్, కందుకూరి చందు, వెంకన్న, సత్యనారాయణ, సైదులు, కొండయ్య పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత

**భువనగిరి, జనవరి 17(మనం న్యూస్) :** తుక్కాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడసందుల లక్ష్మయ్య అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి ఎమ్మెల్యే సహకారంతో పైళ్ల ఫౌండేషన్ ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సాయం మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాసాల శేఖర్‌యాదవ్, పుట్ట వీరేష్‌యాదవ్, నల్లమాస సత్యనారాయణగౌడ్, రత్నపురం పురుషోత్తం, రాసాల శ్రీశైలం, నల్లమాస కిష్టయ్య, మునురి వెంకయ్య, రత్నపురం సురేష్, రత్నపురం కోటేష్, గడసందుల రాజయ్య, వెలకొండ నర్సిరెడ్డి, వార్డుమెంబర్లు జనగామ మహేష్, యూత్ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆర్థికసహాయం



**ఆత్మకూర్(ఎం), జనవరి 17(మనం న్యూస్) :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన కొమ్మురాజుల యాదయ్య మృతదేహానికి టిపిసీసీ ప్రధానకార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సహకారంతో మృతుని కుటుంబానికి తక్షణ సాయంగా 5వేల రూపాయలు మంగళవారం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యాస లక్ష్మారెడ్డి, గ్రామసర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ ఎంపీటీసీ దిగ్గోజు నర్సింహచారి, పాక్స డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, వార్డుసభ్యులు వరికుప్పల శేఖర్, కోరె మల్లేశం, నాయకులు పంజాల నర్సయ్య, ఎద్దు వెంకటేశ్వర్లు, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను, అంజయ్య, శ్రీను, జగన్, ఈదేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర కీలకం



**ఆత్మకూర్(ఎం), జనవరి 17(మనం న్యూస్) :** చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీడియా ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ సభ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్యఅతిధిగా పాల్గొని అవార్డులు అందజేశారు. వివిధ మీడియా సంస్థల్లో చీఫ్ న్యూస్ ప్రొడ్యూసర్, యాంకర్, డబ్బింగ్ ఆర్టిస్టుగా పనిచేస్తూ తెలంగాణ న్యూస్ ప్రొడ్యూసర్ అసోసియేషన్ ట్రెజరర్‌గా పనిచేస్తున్న కొరటికల్ గ్రామానికి చెందిన నరకుడు బిందెల మల్లికార్జున్‌కు అవార్డును తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, సభాధ్యక్షులు రాజశేఖర్, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండ వెంకట్‌రెడ్డి, మీడియా ప్రముఖులు అవార్డును అందజేయడం జరిగింది.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## : డిఎల్‌పిఓ యాదగిరి

**గుండాల, జనవరి 17(మనం న్యూస్) :** ఈనెల 19న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఎల్‌నిఓ యాదగిరి అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే పాఠశాల ఆవరణను మంగళవారం పరిశీలించి కావలసిన వసతులపై సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో జనార్థన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హైమావతి, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, శ్రీనివాస్, చిందం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



